సీఎం జగన్ పాలన సువర్ణాధ్యాయం

- ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్
- కొండాలమ్మ చింత వద్ద ఓఎన్‌జీసీ సంస్థ ఐదో విడత నిధుల పంపిణీ సన్నాహక సభ

ముమ్మిడివరం: దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా మత్స్యకారుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన సీఎం జగన్ పాలన సువర్ణాధ్యాయంగా మిగిలిపోతుందని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ముమ్మిడివరం మండలం కొండాలమ్మ చింత వద్ద సోమవారం నిర్వహించిన ఐదో విడత ఓఎన్‌జీసీ నిధుల పంపిణీ సన్నాహక సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. తొలుత ఆయన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓఎన్‌జీసీ సంస్థ మత్స్యకారులకు నష్టపరిహారంగా ఐదో విడతగా అందజేస్తున్న రూ.161 కోట్లను సీఎం జగన్ మోహన్‌రెడ్డి మంగళవారం వర్చువల్ విధానంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ముందుగా సోమవారం ముమ్మిడివరంలో లబ్ధిదారులతో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ సముద్రం, గోదావరినే నమ్ముకున్న మత్స్యకార కుటుంబాలు మత్స్య సంపద లేక హైదరాబాద్ వంటి నగరాల్లో అపార్ట్‌మెంట్ల వద్ద వాచ్‌మెన్లుగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను


సమావేశానికి హాజరైన మత్స్యకారులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పొన్నాడ

ఎమ్మెల్యేగా గెలిపించిన సామాజిక వర్గానికి మేలు చేయాలని సంకల్పించి మత్స్యకారుల సమస్యలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానన్నారు. అదే స్ఫూర్తితో వేట నిషేధ సమయంలో ప్రభుత్వం ఇచ్చే రూ.4 వేలను రూ.10 వేలకు పెంచి ఏటా మత్స్యకార భరోసా పేరుతో అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో జీఎస్‌పీఎస్ డ్రిల్లింగ్ పనుల వల్ల నష్టపోయిన మత్స్యకారులకు రూ.700 కోట్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తీర ప్రాంతంలో చమురు సంస్థలు ఎనిమిది రిగ్గులు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయని, దానివల్ల నష్టపోతున్న మత్స్యకారులకు నష్ట పరిహారం సాధించేందుకు మీతో కలిసి పోరాడేందుకు సిద్ధమన్నారు. మత్స్యకార సామాజిక వర్గం ఓట్లలో 50 శాతం చీల్చేస్తామంటూ ప్రత్యర్థులు ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. గంగమ్మ తల్లిని నమ్ముకుంటూ నీతికి నిజాయతీగా మారుపేరుగా ఉండే మత్స్యకారుల్లో చీలిక తేలేరని ప్రతిపక్షాలను హెచ్చరించారు. ఈ సందర్భంగా అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త రాపాక వరప్రసాదరావు మాట్లాడుతూ తీర ప్రాంతాల్లో చమురు సంస్థల కార్యకలాపాల వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నష్ట పరిహారం అందేలా చేసి ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణ పేదింటి అక్కచెల్లెమ్మల కోసం దాదాపు 32 పథకాలను జగన్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సమావేశంలో ఎంపీపీలు కోలా గంగా భవానీ, పాలెపు లక్ష్మి, మిరియాం జ్యోతి, జెడ్పీటీసీ సభ్యులు కుడిపూడి శంకరరావు, నేల కిశోర్‌కుమార్, ముదునూరి సతీష్‌రాజు, దొమ్మేటి శామ్యూల్ సాగర్, కోలా బాబ్జి, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కాశి బాలమునికుమారి, దున్నా జనార్దనరావు, పెన్మత్స చిట్టిరాజు, పెయ్యల చిట్టిబాబు, ఢిల్లీ నారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు జగతా పద్మనాభం తదితరులు పాల్గొన్నారు. సభకు పొన్నాడ అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావడంతో సభా ప్రాంగణంతో పాటు ఆ దారంతా జనంతో కిక్కిరిసిపోయింది. ఎమ్మెల్యే పొన్నాడను అగ్నికుల క్షత్రియ యూత్ ఆధ్వర్యంలో మహిపాల చెరువు నుంచి భారీ ర్యాలీతో అభిమానులు సభకు తీసుకొచ్చారు.

ఉచిత విద్యకు దరఖాస్తు చేసుకోవాలి


సమగ్ర శిక్షా ఏపీసీ ఎ.మధుసూదనరావు

అమలాపురం రూరల్: ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశానికి పేద విద్యార్థులు నెల 25వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎ.మధుసూదనరావు సూచించారు. సోమవారం ఆయన అమలాపురంలో విలేకరులతో మాట్లాడుతూ 2024–25 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సి ఉందన్నారు. అనాథ పిల్లలు, దివ్యాంగ చిన్నారులకు ఐదు శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు నాలుగు శాతం, బీసీ, మైనార్టీ, పేదలైన ఓసీ కులాల చిన్నారులకు ఆరు శాతం సీట్లు కేటాయిస్తారన్నారు. 2018 ఏప్రిల్ 2 నుంచి 2019 మార్చి మధ్యలో జన్మించిన చిన్నారులు అర్హులన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాసముంటున్న చిన్నారుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంత చిన్నారుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.40 లక్షలకు మించకుండా ఉండాలని చెప్పారు.

క్లుప్తంగా

ముస్తాబైన మసీదులు


రంగులతో ముస్తాబైన ముల్లా ముస్తాఫా మసీదు

అమలాపురం టౌన్: పవిత్ర రంజాన్ పర్వదినాల సందర్భంగా పట్టణంలోని ముల్లా ముస్తాఫా, జామియా మసీదులను సుందరంగా ముస్తాబు చేశారు. మంగళవారం నుంచి ప్రారంభం కానున్న రంజాన్‌ను పురస్కరించుకుని నిత్యం మసీదుల్లో ముస్లింలు నమాజ్‌లు, ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. రంజాన్ తొలి రోజు చంద్ర దర్శనంతో ఉపవాస దీక్షలు ఆరంభించే ముస్లింలు నెల రోజుల తర్వాత మళ్లీ చంద్ర దర్శనంతో దీక్షలు విరమిస్తారు. ఖురాన్ పఠనం కోసం ఇతర రాష్ట్రాల నుంచి ముస్లిం గురువులు (హాఫీస్‌లు) వచ్చారు. పట్టణానికి చెందిన జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, పట్టణ ముస్లిం పెద్దలు ఎండీ అమీర్, ఎండీ ఆజామ్, మొహిద్దీన్, ఎండీ బషీర్, కర్రార్, హుస్సేన్ తదితరులు ఈ నెల రోజులూ రంజాన్ ఉపవాస దీక్షల్లో ఉంటారు.

సీసీ రహదారులకు శంకుస్థాపన


తాళ్లరేవులో సీసీ రహదారికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ రాయుడు సునీత తదితరులు

తాళ్లరేవు: తాళ్లరేవు, పటవల పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రూ.14 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న సీసీ రహదారులకు ఎంపీపీ రాయుడు సునీత సోమవారం శంకుస్థాపన చేశారు. రూ.6 లక్షలతో పటవల ఎస్సీ పేట, రూ.4 లక్షలతో తాళ్లరేవు జెల్లావారి పేట, రూ.4 లక్షలతో విశ్రాంతి ఉద్యోగుల భవనం వరకూ సీసీ రహదారులను నిర్మించనున్నట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినీదేవి, ఎంపీటీసీ సభ్యులు నందికోళ్ల శ్రీదేవి, రాయుడు గంగాధర్, చిట్టూరి చలపతి, పంచాయతీ కార్యదర్శి సున్న శంకర నారాయణ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ


లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న కౌన్సిలర్ గోవింద్

అమలాపురం టౌన్: పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా స్థానిక 27వ వార్డులో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను వార్డు కౌన్సిలర్ బండారు గోవింద్ సోమవారం పంపిణీ చేశారు. పత్రాలు అందుకున్న లబ్ధిదారుల్లో సొంత గూడు లభ్యమైందన్న ఆనందం కనిపిస్తోందని కౌన్సిలర్ గోవింద్ అన్నారు. పట్టణంలో దాదాపు 2 వేల మందికి లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కొనసాగుతుంది. 27వ వార్డులో జరిగిన పంపిణీ కార్యక్రమంలో వార్డు వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఆర్.శ్రీనివాసరావు, వార్డు సచివాలయ అడ్మిన్, కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

యూడీసీలుగా ఎంపికైన వారికి శాఖల కేటాయింపు

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వం నిర్వహించిన యూడీసీ(అప్పర్ డివిజినల్ క్లర్క్) పరీక్షలో ఉద్యోగాలకు ఎంపికై న వారికి శాఖలు కేటాయిస్తూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్‌శాఖ కార్యదర్శి వి.జయశంకర్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. యానాం నుంచి ఎంపికైన యోగ శుభాకరబాబును పుదుచ్చేరి పోలీస్ శాఖకు, ముత్యాల శ్రీరమ్యను పుదుచ్చేరి పశుసంవర్ధక శాఖకు, చోడి దుర్గాప్రసాద్‌ను పుదుచ్చేరి ఆదిద్రావిడ శాఖకు, సాలగ్రామ శ్రీవెంకట సీత తేజస్విని పుదుచ్చేరి పీడబ్ల్యూడీ శాఖకు, కొరెడ్ల వెంకటరమేష్‌ను డిప్యూటీ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీసుకు కేటాయించారు. వారికి ప్రొహిబిషన్ పీరియడ్ రెండేళ్లు ఉంటుందన్నారు.

రైల్వే లైన్ అలైన్‌మెంట్ మార్చాలని నిరసన

అమలాపురం రూరల్: కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ నిర్మాణంలో భాగంగా మలికిపురం మండలం మేడిచెర్లపాలెంలో అలైన్‌మెంట్ మార్చాలని స్థానికులు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేశారు. తాము నివసిస్తున్న ఇళ్లను తప్పించి ఖాళీ పొలాల నుంచి రైల్వే లైన్ వెళ్లేలా అలైన్‌మెంట్ మార్చాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కొందరు భూస్వాములు గుడిమెల్లంక చేపల చెరువుని మంచినీటి చెరువుగా నమ్మించి రైల్వేలైన్ పేదల ఇళ్ల మీదుగా వెళ్లేలా పథకం పన్నారని ఆరోపించారు. నిరసనలో రాపాక సత్యనారాయణ, ఆర్.కృష్ణారావు, ఆర్.వి శాలాక్షి, రాపాక బాలరాజు, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో గ్రామాలు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- రూ.3.57 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం


చల్లపల్లిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

ఉప్పలగుప్తం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో నడుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మండలంలోని కిత్తనచెరువు, గోపవరం, చల్లపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కిత్తన చెరువులో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, గోపవరంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.కోటి సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అనంతరం చల్లపల్లి గ్రామ పంచాయితీ ఉన్న మూడు సచివాలయాల పరిధిలో జీజీఎంపీ నిధులు ఒక్కొక్క సచివాలయానికి రూ.40 లక్షలు చొప్పున సీసీరోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తూర్పురోడ్డులో రూ.20 లక్షల ఎమ్‌జీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు, డ్రెయిన్ నిర్మాణం, కుసుమవారిపేటలో రూ.26 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రిని అభినందించి పూలమాలలతో సత్కరించారు. అనంతరం మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సీఎం జగన్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ప్రతి సచివాలయ అభివృద్ధికి రూ.20 లక్షలు కేటాయిస్తే ఒక్క అమలాపురం నియోజకవర్గానికి అదనంగా రూ.20 లక్షలు కేటాయించి రూ.40 లక్షలతో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. గ్రామానికి చెందిన పలువురు జనసేన, టీడీపీ నాయకులు మంత్రి విశ్వరూప్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ దంగేటి వీర అచ్యుత జానకి, జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, వైస్ ఎంపీపీ సాదే శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కుంచే బుల్లియ్య, కుంచే గౌరీ, ఇసుకపట్ల జయమణి, యర్రంశెట్టి రామచంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు కాట్రు ధనలక్ష్మి, కొంకి ఏడుకొండలు, వరసాల వెంకటలక్ష్మి, పెట్టా అప్పారావు, వంగా గిరిజా కుమారి, రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి, కార్యదర్శి పినిపే జయరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన


పాఠశాల నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించిన ఎంపీ అనురాధ, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

అల్లవరం: గోడి పంచాయతీ పరిధిలోని గోడిపాలెంలో నూతన పాఠశాల నిర్మాణానికి ఎంపీ చింతా అనురాధ సోమవారం శంకస్థాపన చేశారు. సర్పంచ్ తోట శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ అనురాధ, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అనురాధ మాట్లాడుతూ ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధులు రూ.14.38 లక్షలతో మండల పరిషత్ పాఠశాల భవనం నిర్మించనున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, సర్పంచ్‌లు రాయుడు విష్ణు, రాకాపు విజయలక్ష్మి, బర్రే సీతారత్నం, ఎంపీటీసీలు రాజేశ్వరి, కాండ్రేగుల వాణి, గుబ్బల రంగనాథస్వామి, మాకే కృష్ణమూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి వెంకటేశ్వరరావు, దొమ్మేటి సురేష్, కర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సర్ప వాహనంపై వేంకటేశ్వరస్వామి


సర్ప వాహనంపై ఊరేగుతున్న వేంకటేశ్వరస్వామి

యానాం: పట్టణంలో కొలువైన చారిత్రక వేంకటేశ్వరస్వామి(మీసాల వెంకన్న) కల్యాణోత్సవాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం రాత్రి బెజవాడ బాపన్ననాయుడు మనుమలు ఉత్సవదారులుగా నిర్వహించిన సర్ప వాహనోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి బాలాలయం వద్ద ఉన్న మండపం నుంచి సర్ప వాహనంపై అధిష్ఠింపజేశారు. ఆర్ఏఓ మునిస్వామి తదితరులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిని పురవీధుల్లో మేళతాళాలు, గరగ నృత్యాల మధ్య ఊరేగించారు. చిన్నాసెంటర్, త్యాగరాజవీధి, చింతావారివీధి, స్టేట్‌బ్యాంక్ వీధి, పిల్లారాయవీధి మీదుగా సర్పవాహనం సాగింది.

ఉత్సాహంగా గడప గడపకూ మన ప్రభుత్వం


వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్ తదితరులు

తాళ్లరేవు: స్థానిక గ్రామ పంచాయతీలో సచివాలయం-2 పరిధిలోని గ్రామాల్లో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ కమిటీ కన్వీనర్ ఆకుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి శామ్యూల్‌సాగర్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు నందికోళ్ల శ్రీదేవి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంతు మోహన్, మండల సేవాదళ్ అధ్యక్షుడు భూసారపు పద్మారావు, కేశవస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ కొల్లు శ్రీనువాస్, పిల్లి పరదేశరావు, చిట్టూరి చలపతి, విత్తనాల పండు, బల్లలోవకుమారి తదితరులు పాల్గొన్నారు.

మసీదుల్లో వసతులు కోరుతూ వినతి


కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతి పత్రం అందిస్తున్న జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్

అమలాపురం రూరల్: పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకుని జిల్లాలోని మసీదుల్లో మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించేలా చూడాలని కోరుతూ కలెక్టర్ హిమాన్షు శుక్లాకు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, ముస్లిం పెద్దలు సోమవారం వినతి పత్రం అందజేశారు. నమాజు వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్లు రబ్బానీ, కర్రార్, అలీషా, ముతువల్లి ఖాజా బాబు, గౌస్, అర్షద్ అలీ ఖాన్ తదితరులున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనలో ముందంజ

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- 15 సీసీ రోడ్లు, డ్రెయిన్లు ప్రారంభం


అమలాపురంలో సీసీ రోడ్లకు సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి విశ్వరూప్


16వ వార్డులో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు

అమలాపురం టౌన్: మౌలిక సదుపాయాల పరంగా జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణం ముందంజలో ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 10, 15, 16, 22, 25, 27, 29, 30వ వార్డుల్లో మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావులు పర్యటించారు. వారిద్దరూ రూ.2.81 కోట్లతో నిర్మించిన 15 సీసీ రోడ్లు, డ్రెయిన్ల ప్రారంభించడంతో పాటు మరో 4 సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. 22వ వార్డులో జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 16వ వార్డులో మంత్రి, ఎమ్మెల్సీ కలిసి సీసీ రోడ్డును ప్రారంభించి అక్కడే వైఎస్సార్ సీపీ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఒకపక్క సంక్షేమ పథకాల్ని అమలుచేస్తూనే మరోవైపు అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ మంత్రి విశ్వరూప్ చొరవ తీసుకుని పట్టణంలో మట్టి రోడ్లు అనేవి లేకుండా సీసీ రోడ్లు, బీటీ రోడ్లతో అభివృద్ధి మయం చేశారంటూ కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, కమిషనర్ ఎస్.మనోహర్, వైస్ చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, కౌన్సిలర్లు గొవ్వాల రాజేష్, వాసర్ల లక్ష్మి, దొమ్మేటి రాము, కొల్లాటి దుర్గాబాయి, దొంగ నాగ సుధారాణి, బంగారు గోవిందు, చిత్రపు రామకృష్ణ, యన్నాబత్తుల పద్మ, చిట్టూరి పెదబాబు, కట్టోజు సన్న్యయ్యదాసు, పట్టణ గృహసారథుల కన్వీనర్ ఈతకోట శ్రావణ్, మున్సిపల్ డీఈఈ నాగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలతో పాటు రిజిస్ట్రేషన్ పత్రాలు

అమలాపురం రూరల్: పేదలందరికీ ఇళ్లు పథకంలో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు అందజేయడమే కాకుండా, వాటికి రిజిస్ట్రేషన్ చేసి స్థలంపై హక్కు కల్పించామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. స్థానిక బాలయోగి స్టేడియంలో సోమవారం సాయంత్రం జరిగిన సభలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాలా ప్రగతి పథాన తీసుకెళ్తున్నారని, లబ్ధి పొందిన ప్రతిఒక్కరూ వైఎస్సార్ సీపీని గెలిపించి మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలన్నారు. అమలాపురం మండలంలో సుమారు 3 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా రిజిస్ట్రేషన్ చేసి పత్రాలు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొంతు గోవింద శెట్టి, శ్రీనివాసరావు, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వెంకన్న పందిరి రాట ముహూర్తం

యానాం: స్థానిక భూసమేత వేంకటేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఉదయం పందిరి రాట ముహూర్తం నిర్వహించారు. ఈ సందర్భంగా సంకల్పం, విశ్వక్సేన పూజ, నీరాజన మంత్రపుష్పాలు, తీర్థప్రసాదాల వితరణ జరిపారు. యానాం, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పూజల్లో ఎస్పీ రాజశేఖరన్, టెంపుల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.రామకృష్ణ, ఉత్సవదారులు, ఆలయ అర్చకులు పెద్దింటి రఘురామ వినోదాచార్యులు పాల్గొన్నారు.

విలసవిల్లిలో ఘనంగా పూర్ణాహుతి

ఉప్పలగుప్తం: మండలంలోని విలసవిల్లి శ్రీరామ మందిరంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న నక్షత్ర నవగ్రహ పూర్వక మహా సౌరయాగం సోమవారం ఉదయం పూర్ణాహుతితో ముగిసింది. అనంతరం యాగకర్త మున్నంగి రామకృష్ణ శర్మ, సంతోషి దంపతులచే సూర్యనారాయణమూర్తి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. యాగకర్త మున్నంగి రామకృష్ణ శర్మ, ఋత్విక బృందాన్ని గ్రామ ప్రజలు అభినందించినారు. అనంతరం టి.జ్యోతిస్వరరెడ్డి ఆర్థిక సహాయంతో అన్న సమారాధన జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

పుదుచ్చేరి కలెక్టర్‌గా కులతుంగన్

యానాం: పుదుచ్చేరి నూతన కలెక్టర్‌గా ఎ.కులతుంగన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా అసెంబ్లీ కాంప్లెక్స్ వద్ద సీఎం రంగసామిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కులతుంగన్ ఇప్పటివరకూ కారైకల్ కలెక్టర్‌గా పనిచేశారు. ఇంతకాలం పుదుచ్చేరి కలెక్టర్‌గా పనిచేసిన వల్లవన్ గోవా అడ్మినిస్ట్రేటర్‌గా బదిలీ అయిన సంగతి తెలిసిందే.

సర్కార్ ఎక్స్‌ప్రెస్ పొడిగింపుపై హర్షం

యానాం: సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలును కాకినాడ నుంచి పుదుచ్చేరి వరకూ పొడిగిస్తూ రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి సర్కార్ ఎక్స్‌ప్రెస్ పొడిగింపుపై ప్రయత్నాలు చేస్తున్నానన్నారు. స్పీకర్ ఆర్.సెల్వంతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చించడంతో యానాం వాసుల కల సాకారమైందన్నారు. అదేవిధంగా దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులను సైతం కలిసి అనేక వినతి పత్రాలు సమర్పించానన్నారు.

విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ

అల్లవరం: కొమరగిరిపట్నం, ఓడలరేవు, సామంతకుర్రు, తూర్పులంక ఉన్నత పాఠశాలల్లోని 206 మంది విద్యార్థులకు పరీక్ష కిట్లను ఎస్టీయూ సీనియర్ నాయకులు మోసుగంటి వెంకటేశ్వరరావు సోమవారం అందజేశారు. కొమరగిరిపట్నం హైస్కూల్ హెచ్ఎం ఎంఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ చూపి మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓలు కిరణ్‌బాబు, ఏడుకొండలు, ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌పీపీజీ నాయుడు, రత్నంరాజు, ఆర్థిక కార్యదర్శి సీహెచ్ రాజేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తోట బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి కేవీ విశ్వనాథ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతే సంపూర్ణ అభివృద్ధి

యానాం: సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు సమాన అవకాశాలు పొందడం ద్వారా సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్రనేత కేవీవీ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గిరియాంపేటలో పెరుంతలైవార్ కామరాజర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రథమంగా 1909 ఫిబ్రవరి 28న న్యూయార్క్‌లో జరిగిన మహిళా దినోత్సవం ప్రాధాన్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దంగేటి త్రిమూర్తులు, టీచర్లు కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

అల్లవరం: పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులకు స్థలంపై హక్కు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ సోమవారం అందించారు. గోడి సచివాలయంలో సర్పంచ్ తోట శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్సీ అందజేశారు. కార్యక్రమంలో తోట నరసింహారావు, చవల శ్రీనివాసరావు, రేవు శ్రీనివాసరావు, వీఆర్ఓ ఎస్ శ్రీనివాసరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో మరింత బాధ్యత పెరిగింది

యానాం: కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న వారు ఏఎస్ఐలుగా పదోన్నతులు పొందడం ద్వారా మరింత బాధ్యత పెరిగిందని యానాం ఎస్పీ రాజశేఖరన్ పేర్కొన్నారు. సోమవారం యానాం పోలీస్ శాఖలో రిజర్వు బెటాలియన్(ఐఆర్‌బీ)లో కానిస్టేబుళ్లు పనిచేస్తున్న 27 మంది ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా ఏర్పాటుచేసిన పదోన్నతి, బ్యాడ్జిల బహూకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఏఎస్ఐలుగా పదోన్నతి పొందినవారికి బ్యాడ్జ్‌లు, క్యాప్ అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో సీఐ షణ్ముగం, ఎస్ఐ జిల్లెళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు అడ్డుకట్ట

యానాం: రహదారిపై ప్రయాణించేటప్పుడు వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌ను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బైక్‌పై వెళ్లేటప్పుడు హెల్మెట్‌ను, కారుపై వెళ్లేటప్పుడు సీటు బెల్టును తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు.

వైభవంగా శివరాత్రి మహోత్సవాలు

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వర స్వామివారి ఆలయంలో ఈ నెల 8 నుంచి ప్రారంభమైన మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. నాలుగో రోజు సోమవారం స్వామివారికి పంచామృతాభిషేకములు, నిత్యాభిషేకాలు, అమ్మవారికి కుంకుమపూజలు నిర్వహించారు. మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా 12వ తేదీ మంగళవారం పవిత్ర వృద్ధ గౌతమీ నది వద్ద హంస వాహనంపై తెప్పోత్సవం నిర్వహించనున్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

అమలాపురం రూరల్: ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ అమలాపురం మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులతో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పీవీవీ రమణి మాట్లాడుతూ సమాజంలో 50 శాతంపైగా ఉన్న యువత రాబోయే ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొని ప్రధాన భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కు విలువను గుర్తించాలని చెప్పారు.